నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
గురువారం | 30 నవంబర్ 2023 పేజీలు 8

అవుకు రెండవ టన్నెల్ ప్రారంభోత్సవానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను

# నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలన

- నంద్యాల జిల్లా కలెక్టర్‌తో కలిసి కాన్వాయ్ రిహార్సల్స్‌ను నిర్వహించిన ఎస్పీ


ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న అవుకు టన్నెల్

**అవుకు, మేజర్‌న్యూస్ :**
ఈ నెల 30వ తేదీన అవుకు రెండవ టన్నల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా మ్యాక్స్ ఇన్ఫ్రా లిమిటెడ్ కంపెనీ క్యాంప్ వద్ద ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకు విచ్చేసిన పోలీసు అధికారులకు సిబ్బందితో నంద్యాల మిగతా 2లో



వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తున్న సీఎం వైఎస్.జగన్

# జిల్లాలో రూ.400 కోట్లతో పరిశ్రమలు

- రూ.280 కోట్లతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు
- పత్తికొండ మండలంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్
- గుట్టపాడు క్లస్టర్‌లో మౌలిక వసతుల ఏర్పాటుకు రూ.21 కోట్లు
- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**
జిల్లాలో రూ. 400 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న వివిధ రకాల పరిశ్రమలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బుధవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఓర్వకల్లు మెగా ఇండ్రస్టియల్ పార్కులో 280 కోట్ల రూపాయలతో ఫార్మాస్యూటికల్స్, 90 కోట్ల రూపాయలతో న్యూట్రాస్యూటికల్స్, పత్తికొండలో 12.05 కోట్ల రూపాయలతో టమోటా ప్రాసెసింగ్ యూనిట్, గుట్టపాడు క్లస్టర్‌లో మౌళిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఎన్నికలకు మరికొద్ది రోజులే సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వివిధ రకాల పనులకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తోంది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి చెందిన రైతాంగం కోరుకుంటున్న టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కూడా ఉండడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడుతూ గుట్టపాడు క్లస్టర్‌లో 21.40 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో మౌళిక వసతులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. రహదారులు, మురుగుకాలువలు, విద్యుత్ సదుపాయం కల్పించి పారిశ్రామికవేత్తలకు అందజేస్తామని ఆమె చెప్పారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ పార్కులో శిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ 280 కోట్ల రూపాయలతో ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రేడియంట్స్ పరిశ్రమకు ఎపిఐఐసి ద్వారా 25ఎకరాల స్థలం కేటాయించామని చెప్పారు. ఆర్‌పిఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 90 కోట్ల రూపాయలతో ఏర్పాటు కానున్న న్యూట్రాస్యూటికల్స్ పరిశ్రమకు 11 ఎకరాలు కేటాయించినట్లు ఆమె తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా మిగతా 2లో


శంకుస్థాపన చేస్తున్న దృశ్యం


రేషన్ బియ్యం

- విస్మయం కలిగిస్తున్న కొందరు రేషన్ డీలర్ల నిర్వాకం
- ప్రజా పంపిణీ వ్యవస్థపై రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపం
- అక్రమాలకు అడ్డుకట్ట పడేదెలా?

అమ్ముకున్నారేమో...
కొనుగోలు చేసి

# పంపిణీ చేశారు!

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్:**
బండి ఆత్మకూరు మండల పరిధిలోని కొందరి రేషన్ డీలర్ల అక్రమాలు మండల వ్యాప్తంగా విస్మయాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మండల కేంద్రానికి ఈశాన్య గ్రామాలలోని డీలర్ల నిర్వాహకంతో తమకు రేషన్ బియ్యం సకాలంలో అందడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. డీలర్లు నెలలో మొదటి వారం ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన రేషన్‌ను గోడౌన్ నుండి తమ గ్రామాలకు చేరవేర్చుతున్నారని తర్వాత రెండు, మూడు రోజుల్లో అర్ధరాత్రి ఆటోలలో అక్రమంగా తరలించుకొని సొమ్ము చేసుకుంటున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు కోడై కూస్తున్నారు. ఈనెల తమకు రేషన్ అందడం లేదని ప్రజలు సదరు డీలర్ల వద్దకు వెళ్లి నిలదీయగా డీలర్లు అయోమయంలో పడ్డారు. సమస్య పెద్దది కాకుండా ఆ రేషన్ డీలర్లు సుమారు 50 కేజీల 10 బస్తాలను తమకు ఒక్కొక్క బస్తా రూ.800లు చొప్పున కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేశారన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రేషన్ వ్యాపారస్తుడి వద్ద రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి సంఘటనలు ఉదాహరణకు చెప్పుకోవచ్చేమో కానీ మిగతా 2లో


మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

భూ పంపిణీ పథకంతో పేదలకు

# శాశ్వత హక్కు : మంత్రి జయరాం

- బడుగు, బలహీన వర్గాలకు సకల హక్కులు కల్పిస్తున్న జగనన్న

**ఆలూరు, మేజర్ న్యూస్ :**
భూ పంపిణీ పథకంతో పేదలకు పేదలకు శాశ్వతంగా హక్కు కల్పిస్తున్నామని పేదలు ఎట్టి పరిస్థితిల్లో ప్రభుత్వం ఇచ్చిన భూములు అమ్ముకోవద్దని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు.బుధవారం ఆలూరు పట్టణంలో ఇబ్రహీం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన భూ పంపిణీ కార్యక్రమంలో వారితో పాటు ఆర్డీఓ రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం ఆలూరు నియోజకవర్గంలో 709 రైతులకు 889.31 ఎకరాలు భూ పంపిణీ చేపట్టారు. ఆలూరు మండలంలో 47 మంది రైతులకు 60.74 ఎకరాలు పంపిణీ చేశామని అలాగే ఎస్సీ కార్పోరేషన్ ద్వారా 495 మంది రైతులకు 834.51 ఎకరాలు భూ శాస్వత హక్కు కల్పిస్తామని మిగతా 2లో

తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేలా

# చర్యలు తీసుకుంటున్నాం : కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :**
తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 పై మిగతా 2లో


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

సూర్య



(మొదటిపేజీ తరువాయి)

1200 మందికి ఉపాధి లభిస్తుందని ఆమె చెప్పారు. పత్తికొండ పర్యటనలో ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకునే వైపుగా అక్కడ 12.05 కోట్ల రూపాయలతో 3.60 ఎక రాల విస్తీర్ణయంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 12 మండలాల్లో (కర్నూలు 10 మండలాలు, నంద్యాల 2 మండలాలు) 4,788 హెక్టార్లలో 1.68 లక్షల మెట్రిక్ టన్నుల టమోటా పంట సాగు చేస్తారని, టమోటా సాగు చేసే రైతులు ఈ ప్రాసెసింగ్ యూనిట్ కావాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారని, దీని వల్ల రైతులకు మంచి ధర దొరుకుతుందని, స్థానికంగానే మార్కెట్ కూడా లభిస్తుందని ఆమె చెప్పారు.

కర్నూలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని

# జిల్లాలో రూ. 400 కోట్లతో పరిశ్రమలు



సీఎం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి చెప్పారు. ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని ఆయన చెప్పారు. ఇండస్ట్రియల్ పార్కుకు నీటి సదుపాయం కల్పించేందుకు మొదటి దశ పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. ముచ్చు మర్రి నుండి నీటిని తీసుకువస్తామని ఆయన తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ ప్రజలు కోరిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడు నెలల కాలంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపన చేయడం శుభపరిణామ మని పేర్కొన్నారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుతో ఇక్కడి టమోటా రైతుల కష్టాలు తీరిపోతాయని ఆమె అన్నారు. రాయలసీమలో మదన పల్లి తర్వాత టమోటా పంటను అధికంగా పండించేది పత్తికొండ ప్రాంతంలోనేనని ఆమె చెప్పారు. వెనుకబడ్డ పత్తికొండ అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందులో భాగంగానే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారని, అలాగే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నుండి 77 చెరువులకు నీటిని నింపే పని ప్రారంభించారని ఆమె చెప్పారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విజయమనోహరి, వ్యవ సాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఐలా చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ సోమశేఖర్, ఫుడ్ ప్రాసెసింగ్ సోసైటీ ఈడి ఉమాదేవి, పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, సంబంధిత అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పత్తికొండ మండలంలో టమోటా పరిశ్రమ ఏర్పాటు పై రైతుల హర్షం



పత్తికొండ మండలంలో రూ12 కోట్ల వ్యయంతో టమోట ప్రాసెసింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. పత్తికొండ పరిసర ప్రాంతాల మండలాలు ఆస్పరి, దేవనకొండ, ప్యాపిలి, మండలాలలో రైతులు ప్రతి సంవత్సరం టమోట పంటను సాగు చేస్తుంటారు, మార్కెట్ ధర తక్కువగా ఉన్న సమయంలో పంట కోత కూలీల కు సరిపడ ఆదాయము కూడా వచ్చేది కాదు,టమోట ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడం చేత మాకు ఖచ్చితముగా మంచి ధర లభిస్తుందని ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు బి.శ్రీనివాసులు.

**బి.శ్రీనివాసులు రైతు,**
**పత్తికొండ మండల కేంద్రము.**

నేను ప్రతి సంవత్సరం దాదాపు మూడు ఎకరాలలో టమోట పంట సాగు చేస్తుంటాను, దాదాపు 20 సంవత్సరాల నుండి మా ప్రాంతంలో టమోట ప్రాసేసింగ్ యూనిట్ నెలకొల్పుతారని ఎదురు చూసే వారం కానీ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పత్తికొండ పర్యటనకు వచ్చినప్పుడు మీ ప్రాంతంలో టమోట ప్రాసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పత్తికొండ మండల కేంద్రంలో టమోట ప్రాసెసింగ్ యూనిట్ కు వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేయడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు నాగిరెడ్డి.

**కె.నాగిరెడ్డి రైతు,**
**హెూసూరు గ్రామం,**
**పత్తికొండ మండలం, కర్నూలు జిల్లా,**



నేను ప్రతి సంవత్సరం దాదాపు ఐదు ఎకరాల పొలంలో టమోట పంట సాగు చేస్తుంటాను. కానీ పంట పండించిన తర్వాత రైతు కంటే మధ్య దళారీలు ఎక్కువ లాభపడు తున్నారు. రైతులు చాలా నష్టపోతున్నారు. ఇలాంటి విషయాలను మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు దృష్టిలో ఉంచుకొని ఈరోజు పత్తికొండ మండల కేంద్రంలో టమోట ప్రాసెసింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేయడం వల్ల మాలాంటి మధ్యతరగతి రైతులకు చాలా ఆనందంగా ఉంది. రైతు పండించిన టమోట పంటను ఖచ్చితముగా మంచి ధర కల్పిస్తారని ఆనందాన్ని వ్యక్తం చేశారు బి. వీరభద్ర.

**బి.వీరభద్ర రైతు,**
**హెూసూరు గ్రామం, పత్తికొండ మండలం,**
**కర్నూలు జిల్లా,**



నేను ప్రతి సంవత్సరం నాకు ఉన్న 7 ఎకరాలలో టమోట పంట ను సాగు చేస్తుంటాను. పండించిన టమోట పంటకు మద్దతు ధర లేక, నిలువ చేసుకొన లేక, చాలా ఇబ్బందులు పడేవారు, కానీ ఈరోజు పత్తికొండ మండల కేంద్రంలో టమోటా ప్రాసేసింగ్ యూనిట్ కు శంకుస్థాపన చేయడం వల్ల మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇకపై ఏ మార్కెట్ కు వెళ్లకుండా టమోట ప్రాసెసింగ్ యూనిట్ కి తీసుకెళ్తే మంచి ధర లభిస్తుందనే నమ్మకాన్ని ప్రభుత్వం కల్పించినందుకు ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

**బి.ఆంజనేయులు రైతు,**
**పెద్దహుల్తి గ్రామం, పత్తికొండ మండలం,**
**కర్నూలు జిల్లా.**

### తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేలా

## చర్యలు తీసుకుంటున్నాం : కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్,ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కు సంబంధించి రీవెరిఫై చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజకీయ పార్టీలు ఏమైనా పొరపాట్లను గమనించి ఉంటే అందుకు సంబంధించి ఫార్మ్ 6,7,8 రూపంలో ఈఆర్‌ఓలకు అందజేయాలని సూచించారు. బిఎల్వోలు ఎన్నికలకు సంబంధించిన పనులను జాగ్రత్తగా, బాధ్యతతో విధులు నిర్వర్తించేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాకు సంబంధించి వారు గమనించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధి,,ఎమ్మెల్సీ బి.టి నాయుడు, టీజీ భరత్, కేఈ ప్రభాకర్, కేఈ శ్యాంబాబు, జయ నాగేశ్వరరెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, టిడిపి బీసీ సెల్ ప్రెసిడెంట్ సత్రం రామకృష్ణుడు, వైఎస్ఆర్సిపి స్టేట్ లీగల్ సెక్రెటరీ పుల్లారెడ్డి, బిజెపి పార్టీ నుండి సాయి ప్రదీప్, బిఎస్పి పార్టీ నుండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్ముకున్నారేమో...

## కొనుగోలు చేసి పంపిణీ చేశారు!

(మొదటిపేజీ తరువాయి)

మండల వ్యాప్తంగా ఇలాంటి రేషన్ అక్రమాలు ప్రతిరోజు బాగానే జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ప్రజాపంపిణీ వ్యవస్థపై నిఘా ఉంచాల్సిన మండల రెవెన్యూ యంత్రాంగం అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని డీలర్ల దగ్గరనే భద్రపరచి రేషన్ వాహనాల ద్వారా గడప గడపకు వెళ్లి పంపిణీ చేయాల్సి ఉండగా రేషన్ డీలర్ల అక్రమాలు ఎలా పుట్టుకొస్తున్నాయన్న ప్రశ్న అందరిలోను మెదలుతుంది. రేషన్ వాహనాల యజమానులు రేషన్ డీలర్లతో కుమ్మక్కైనారా అని నిర్ధారించి అక్రమాలకు పాల్పడుతున్న రేషన్ డీలర్లపై రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డోన్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** డోన్ మున్సిపల్ పరిధిలో మంచినీటిని సరఫరా చేసే నీటి శుద్ధి కేంద్రం వద్ద క్లారీ ఫ్లోక్యులేటర్‌ని శుభ్రం చేస్తుండటం వలన ఈనెల 29, 30వ తేదిలలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, మరల డిసెంబర్ 1వ తేది నుండి నీటి సరఫరా యధావిదిగా కొనసాగుతుందని, కావున ప్రజలు ఈ అంతరాయానికి సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### భూ పంపిణీ పథకంతో పేదలకు

## శాశ్వత హక్కు : మంత్రి జయరాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వమే వారి బకాయిలు చెల్లించి వారికి పూర్తిగా భూ హక్కు కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు భూ పంపిణీ పై చొరవ చూపలేదని వైఎస జగనన్న పేదల పక్షపాతి కావున వంద ఏళ్ల తర్వాత మళ్లీ భూసర్వే చేపడుతున్నారనిబడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఏరూరు శేఖర్,నారాయణస్వామి, మార్కెట్ యార్డు చైర్మన్ నారాయణ, ఎంపిపి రంగమ్మ, మండల కన్వీనర్ వీరేష్, వైస్ ఎంపిపిలు శ్రీరాములు, నాగవేణి శ్రీధర్, దేవిరెడ్డి, గోవిందు, కోగిలతోట శేషప్ప, మాజీ ఎంపిపి బసప్ప, గోవర్ధన్, లుముంబా, రాంభీంనాయుడు, రంగన్న, తిక్కన్నలు పాల్గొన్నారు.



భూ పంపిణీ పత్రాలను అందిస్తున్న మంత్రి జయరాం,ఆర్డీఓ రామలక్ష్మి

### అవుకు రెండవ టన్నెల్ ప్రారంభోత్సవానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను

# నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి పరిశీలన



భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్.పి రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని, అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. బందోబస్తుకు వచ్చిన మొత్తం సిబ్బందిని అధికారులను 6 సెక్టార్‌లుగా విభజించి డ్యూటీలు ఏర్పాటు చేయడమైనది. ప్రతి ఇంచార్జి అధికారులకు బ్రీఫింగ్ చేసి పలు సూచనలు, సలహాలు జాగ్రత్తల గురించి తెలియజేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండి పకడ్బందీ భద్రతతో విధులు నిర్వహించాలన్నారు. కేటాయించిన విధులలో పూర్తి బాధ్యతలతో విధులు నిర్వహించాలన్నారు. ఎటువంటి రిమార్కులు లేకుండా బాగా పని చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ఎల్ 1 మరియు ఎల్ 2 వద్ద హిల్స్ ఏరియాలలో వివిఐపి వెల్లే ప్రతి మార్గాలలో యాక్సెస్ కంట్రోల్ వారు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. విధులపట్ల అలసత్వం వహించరాదన్నారు. హెలిప్యాడ్ టన్నల్ ఎల్ 1 మరియు ఎల్2 బారికెడింగ్, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ బందోబస్తు స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలు, సెక్టర్ ఇంచార్జి అధికారులు, రూట్ బందోబస్తు ఆఫీసర్లు వారి సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. 2 డీఎస్పీలు, 10 మంది సి.ఐలు, 26 మంది ఎస్.ఐలు, 108 మంది ఎ.ఎస్.ఐలు, 173మంది హెడ్ కానిస్టేబుళ్లు, 173మంది కానిస్టేబుళ్లు, 60మంది మహిళా పోలీసులు , 18మంది హోంగార్డులు, 114 సెక్షన్ల ఏఆర్ పోలీసులు, 2 స్పెషల్ పార్టీ పోలీసు బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. అనంతరం కాన్వాయ్ రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పీ మరియు జిల్లా కలెక్టర్‌తో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటరమణ, ఎ.ఆర్ ఎస్పీ చంద్రబాబు, డోన్ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్, ఇంటెలిజెన్స్ డీఎస్పీ గోపాలకృష్ణ, ఆర్.అండ్.బి ఎస్.ఈ శ్రీధర్ రెడ్డి, రూరల్ వాటర్ సప్లై ఎస్.ఈ మనోహర్, బందోబస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# కల్లుకుంట గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్..

**అనుమానాస్పద ఇళ్లల్లో సోదాలు..**

**30లీటర్ల నాటుసారా స్వాధీనం..కేసులు నమోదు..**

**సరైన రికార్డులు లేని 8 మోటర్ బైక్‌లు స్వాధీనం..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీజి.కృష్ణకాంత్ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డివిజన్ డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసులు బృందాలుగా విడిపోయి బుధవారం తెల్లవారుజామున పెద్దకడుబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో బుధవారం కోసిగి సిఐ ఎరిషావలి, అయా పోలీస్‌స్టేషన్ ఎస్ ఐలు పోలీసు సిబ్బంది కలసి కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు ఎమ్మిగనూరు డివిజన్ డిఎస్పీ సీతరామయ్య విలేకరులకు తెలిపారు. అలాగే గ్రామంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో అనుమానాస్పదం కల్గి ఉన్నఇళ్ళను తమపోలీసు సిబ్బంది సోదాలు నిర్వహించడం జరిగిందని అందులో కొందరు వ్యక్తులు వద్ద నుంచి సుమారుగా 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని అదే విధంగా సరి అయిన రికార్డు లేని 8 మోటర్ బైక్ లను స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. అలాగునే ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. అసాంఘిక శక్తులకు అడ్డుకట్టి వేసి నేర రహిత గ్రామాలను తీర్చి దిద్దాలన్న ఉద్దేశ్యములతోనే ఈ దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్ఆపరేషన్ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పీ తోపాటకోస్గి సి.ఐ. ఎరిషావలి. మంత్రాలయం సి.ఐ.శ్రీనివాసులు. పెద్దకడుబూరుఎస్ఐ.మహేష్‌కుమార్. గోనెగండ్ల ఎస్ఐ.తిమ్మారెడ్డి. మంత్రాలయం.ఎస్ ఐ.వేణుగోపాల్. కోస్గి ఎస్ ఐ.సతీష్. ఎమ్మిగనూరు పట్టణంట్రాఫిక్ ఎస్.ఐ.రమేష్. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సారా తయారీదారుల ఇళ్లపై పోలీసుల దాడులు

**60 లీటర్ల సారాయి పట్టివేత.. ముగ్గురు అరెస్ట్**



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నగరంలోని బంగారు పేటలో అక్రమంగా నాటు సారా తయారు చేస్తున్నారన్న సమాచారంతో రెండో పట్టణ సిఐ ఇంతియాజ్ భాష తన సిబ్బందితో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తుల్ని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు ఖాజావలి, చంద్రశేఖర్ రెడ్డి,గోపీనాథ్,ఖాన్, ప్రేమ, రెండో పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి - కొడుకుకు గాయాలు



లారీని ఢీకొన్న ఆటో, మృతి చెందిన అబ్దుల్ రజాక్

**గడివేముల, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గడివేముల గ్రామానికి చెందిన అబ్దుల్ రజాక్ తన కుమారుడు అజ్మతుల్లాతో కలిసి సొంత ఆటోలో కూరగాయలు అమ్ముకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు. ప్రతిరోజు లాగానే బుధవారం ఉదయం గడివేముల నుండి కూరగాయలు అమ్ముకోవడానికి వెళ్తుండగా బూజునూరు గ్రామ సమీపంలోని వైయస్ రెడ్డి పెట్రోల్ బంకు ముందర లారీ టీయస్ 29టిఏ 9585 డ్రైవర్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపి వేయడంతో ఆటో ఢీకొని ముల్లా అబ్దుల్ రజాక్ (48) అక్కడికక్కడే మృతిచెందగా ఆయన కుమారుడు ముల్లా అజ్మతుల్లా పూర్తిగా తీవ్రగాయాలు కావడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ గంగోలు నాగరాజుపై మృతుని భార్య రమిజాబి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గడివేముల ఏఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


## శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము
### యాగంటి క్షేత్రము, బనగానపల్లె మండలం, నంద్యాల జిల్లా

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా శ్రీయుత కమీషనరు, దేవదాయశాఖ, గొల్లపూడి, విజయవాడ వారు ముగ్గురు అర్చకులను నియమించుకొనుటకు పోస్టులను నియామకపు కమిటీ ద్వారా నియామకం చేయుటకు అర్హత గల అభ్యర్థులు ధరఖాస్తులు దాఖలు చేసుకొవలసినదిగా కోరడమైనది.

పైన వివరించిన పోస్టులకు వారి యొక్క పేరు, తండ్రి పేరు, పుట్టిన తేది ధృవీకరణ పత్రం, జన్మస్థలం, మరియు అర్చకత్వం నందు అనుభవ ధృవీకరణ పత్రాలతోపాటు అభ్యర్థులకు 18 సంవత్సరాలు నిండి ఉండవలెను. మరియు దేవాదాయశాఖ వారిచే నిర్వహించబడిన శైవాగము ప్రవేశ పరీక్షల యందు ఉత్తీర్ణత సాధించియుండవలెను. పై అర్హతలు గల అభ్యర్థులు ధరఖాస్తులను 20.12.2023వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు కార్యాలనిర్వహణాధికారి వారి కార్యాలయమునకు పంపుకొనవలెను. శైవాగమ సాంప్రదాయమునకు చెందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. శ్రీయుత కమీషనరుగారి ద్వారా నియమింపబడిన ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయబడును.

స్వామివారి సేవలో
కార్యనిర్వహణాధికారి


## చంద్రబాబుతోనే పేదల జీవితాలకు భరోసా

**బనగానసల్లె,మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే నిరుపేదల జీవితాలకుభరోసాలభిస్తుందని టీడీపీ నాయకులు బొబ్బలమద్దిలేటిరెడ్డి,నుసివిష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బనగానపల్లెపట్టణంకొండపేటలోని 105బూత్‌లో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగిప్రజలకు టీడీపీ పథకాలపైఅవగాహన కల్పించారు. 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డినిభారీ మెజార్టీతో గెలిపించడంతో పాటు చంద్రబాబును సీఎంగా చేసుకోవలసిన అవసరం ఎంతైనాఉందని వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఆయా కుటుంబాలకు చేకూరే లబ్ది గురించి అవగాహన కల్పించారు.



## ఆటో కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గడివేముల, మేజర్‌న్యూస్:**

మండలంలోని గడిగరేవుల గ్రామానికి చెందిన చిలుకల చిన్నస్వాములు కుటుంబ పరిస్థితి బాగోలేక, అప్పుల బాధ తాళలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం ఇంటిముందర కళ్లాపు చల్లే సౌభాగ్య పేడ రంగును త్రాగి ఆత్మహత్య చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మరణించగా విషయం తెలుసుకున్న గడివేముల సీఐటీయూ ఆటో యూనియన్ కార్మి కులు కలిసి రూ.21,500 లు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. సీఐటీయూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మి కులకు ఆపదవస్తే ఆదుకుంటామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆటో కార్మికులు లక్ష్మయ్య, కాంతారావు, రాజు మరియు యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.



# కేబుల్ వైరు చోరీ కేసు నమోదు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్:** మిడ్తూరు మండల కేంద్రంలోని 33-11 కేబుల్ వైరు చోరీ జరిగినట్లు ఏఈ క్రాంతి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ జగన్‌మోహన్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన విధానం మేరకు కాఫర్ కేబుల్ వైరు దాదాపు 600మీటర్లు చోరీ అయినట్లు దాని విలువ సుమారు రూ.60వేలు అవుతుందని అన్నారు. ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కర్నాటక మద్యం స్వాధీనం..



మద్యం తరలిస్తున్న నిందితులతో పోలీసులు

**హాలహర్వి,మేజర్ న్యూస్‌:** కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా జాలపాడు గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి బుధవారం వేకువ జామున మోకా నుంచి బైకుపై 288 కర్నాటక టెట్రా ప్యాకెట్లను హాలహర్వికి అక్రమంగా తరలిస్తుండగా సమాచారం అందుకున్న హాలహర్వి పోలీసులు హర్దగేరి రహదారిలో దాడులు చేసి పట్టుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. శివ నుండి అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకొని బైక్‌ను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడులలో గోవర్దన్,నాయక్,అశోక్,అయ్యస్వామిలు పాల్గొన్నారు.

# చలానాలు నిలుపుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన సెన్సార్ కెమెరాల ద్వారా వాహనాలను వేస్తున్న చలానాలనునిలుపుదలచేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం ట్రాన్స్‌పోర్టు ఉప రవాణా కమిషనర్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయులు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ తీసుకరావడం మంచిదన్నారు. అయితే సిగ్నల్స్ జంప్ చేశారంటూ పెద్ద ఎత్తున చలానాలు వేయడం దారుణమన్నారు. సిగ్నల్స్ వ్యవస్థపై ప్రజలకు అవగాహన కల్పించిన తర్వాత చలానాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు హుసేన్‌వలి, రాధాక్రిష్ణ, మాలిక్‌బాష, కుమార్ పాల్గొన్నారు.

# మురికి కాల్వల పనులను పూర్తి చేయండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని రెవిన్యూ భవన్ సమీపంలో వ్యాపారదుకాణాల వద్ద మురికి కాల్వల పనులను పూర్తి చేయాలని జనసేన నాయకులు తాహేర్ వలి, పులిరాజులు పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ, రెవిన్యూ భవన్ వద్ద దుకాణాల ముందు మురికి కాల్వ పనులు దాదాపు నాలుగు నెలల నుండి చేస్తూనే ఉన్నారని, ఈ పనులు కూడ దుకాణ దారులు చేయించుకుంటున్నట్లు సమాచారం. మంగళవారం సాయంత్రం సమయంలో చిన్నపాప మురికి కాల్వలో పడిన సంగతి పాఠకులకు విధితమే. ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వమే పనులు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనంతరం తహశీల్దార్ వెంకట లక్ష్మీకి వారు వినతిపత్రం అందజేశారు. జనసైనికులు శాంత,శ్యామ్, వీరేష్, నవీన్, అమరేష్, అయ్యప్ప, లోకేష్, రాము, వలి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నలంద కళాశాలను వెంటనే సీజ్ చేయాలి



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీలో ఉన్న నలంద జూనియర్ కళాశాలను వెంటనే ఉన్నతాధికారులు సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం కళాశాల ముందు నిరసన తెలిపారు. విద్యార్థులకు శిరోముండనం చేసిన యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు రాజునా యుడు, జయరాజు, ధనుంజయుడు, ముద్దం నాగనవీన్, మహేశ్, షేక్ రియాజ్, రాంబాబు, సురేష్, ఆనంద్, వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రెండు రోజుల క్రితం కళాశాలలో సీనియర్, జూనియర్ హాస్టల్ విద్యార్థులు మెస్ హాల్‌లో గొడవ పడ్డారనే నెపంతో కళాశాల ప్రిన్సిపాల్ మహే శ్వరరెడ్డి 6మంది విద్యార్థులకు శిరోముండనం చేయించి ఓ సీనియర్ విద్యార్థిని చితకబాది చేయి విరిగేలా కొట్టడం జరిగిందన్నారు. దాదాపు గంటపాటు కళాశాల ప్రాంగణంలో కూర్చుని భారీ ధర్నా నిర్వహించారు. సంఘాల నేతలను నలందా కళాశాల యాజమాన్యం బెదిరించే ప్రయత్నం చేయగా విద్యార్థి సంఘాల నేతలకు యాజమాన్యానికి తీవ్ర వాగ్వావాదం చోటుచేసుకుంది. వెంటనే కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

సూర్య



## జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఇ స్కూల్ విద్యార్థులు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని క్రాంతి నగర్లో ఉన్న శ్రీ శాంతినికేతన్ సి.బి.ఎస్.ఇ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 26వ తేదీన ప్రొద్దుటూరు పట్టణం జార్జ్ క్లబ్‌లో జే కేడి కుంగ్ పూ మార్షల్ ఆర్ట్స్ మరియు స్పోర్ట్స్‌యూత్ అసోసియేషన్,ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన ఏపీ స్టేట్ ఓపెన్ జెకేడి కుంగ్‌ఫు కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలలో శ్రీ శాంతిని కేతన్ విధ్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. అండర్-11 విభాగములో సుష్రత్ వెండి పతకం, అండర్-12విభాగములో ఫరూక్ మరియు శివలోకేష్ కాంస్య పతకాలను, అలాగే అండర్ 14 విభాగములో సత్యానంద రెడ్డి మరియు డి పునీత్ కాంస్య పతకాలను సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మాట్లాడుతూ తమ విద్యార్థుల అభ్యున్నతి కోసం తాము నిరంతరం పాటుపడుతున్నామన్నారు. విద్యార్థులు ఒక్క చదువులో మాత్రమే కాకుండా సహ పాఠ్య కార్యక్రమాల్లో కూడా పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలన్నారు. క్రీడల వల్ల శారీరక వ్యాయామమే కాకుండా మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు.రాష్ట్ర ,జాతీయ స్థాయి ప్రశంసాపత్రాలు విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ కల్పనకు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వారికి ఉత్తమ శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను స్కూల్ చైర్మెన్ సుధాకర్ అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుడ్‌బాల్ పోటీల్లో నాగలదిన్నె జడ్పీ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ



**నందవరం,మేజర్ న్యూస్ :** ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు వైజాగ్ లో స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయిఫుడ్ బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ జట్టులో నాగలదిన్నె జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న ఉషారాణి అనే విద్యార్థినీ ఆడింది. ఇందుకు సంబంధించిన ప్రశంసా పత్రాన్ని బుధవారం నాడు జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లలితా కుమారి క్రీడాకారిణీ ఉషారాణికి అందించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఈటీ ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఈ స్టాంపింగ్ పద్ధతి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పరిధిలో 9 మంది స్టాంప్ వెండర్లకు ఈ స్టాంపులు అమ్మేందుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాలకు దగ్గరలో ఉన్న ఈ స్టాం పు అమ్మకం దారుల వద్దకు వెళ్లి కొనుగోలు చేసుకుని దస్తావేజులు సిద్ధంచేసుకుని ఆయా పంచాయతీలలో రిజిస్ట్రార్ చేసుకోవచ్చున్నారు. చలానా ఆన్లైన్లో కట్టుకోవచ్చున్నారు. దస్తావేజుల అనుమతి అవసరం లేదన్నారు. 2.0 నూతన సాఫ్ట్వేర్ విధానాన్ని సబ్‌రిజిస్ట్రార్‌శాఖలో తీసుకోనిరావడంజరిగిందన్నారు. ఆళ్లగడ్డ సబ్‌రిజిస్ట్రార్ పరిధిలో 12 గ్రామ పంచాయతీలలో(ఆళ్లగడ్డ, చాగలమర్రి, అహోబిలం,బాచేపల్లి, పాత కందుకూరు, మిట్టపల్లి, చిన్న వంగలి, డి.వనిపెంట,ముత్యాలపాడు, మల్లివేముల,పెద్దవంగలి,మందలూరు,ఆర్ నాగులవరం) రిజిస్ట్రేషన్ చేసేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. మీకు అందుబాటులో ఉన్న గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు అవసరం లేదన్నారు.



అబ్దుల్ సత్తార్

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. వైసీపీ నాయకులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :**ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా జెసిఎస్ అధ్యక్షుడు షేక్ బాబూలాల్, వైసిపి మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలుఎంపిటిసివరికూటివెంకటరాముడు, గోవిందయ్య తెలిపారు.బుధవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో సచివాలయం రెండు పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైసిపి జెండాను ఆవిష్కరించి సంక్షేమ పథకాల వివరాల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారీగా పని చేస్తూ సచివాలయం పరిధిలోని, తోడేండ్లపల్లె, చక్రవర్తుల పల్లె, ముత్యాలపాడు తండా, గ్రామాలకు సంబంధించి నవరత్నాలు, అమ్మ ఒడి, విద్యా దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్, రైతు భరోసా, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పెన్షన్లు, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలకు 17 కోట్ల 72 లక్షల 3841 రూపాయలను వివిధ రూపాలలో ప్రజలకు అందించడం జరిగిందన్నారు.ఎవరికీ ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చేస్తున్నారని ప్రశంసించారు. జగనన్న పాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కరించడం జరిగిందని వారు తెలిపారు . ప్రజలకు తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ దాదాపుగా అమలు చేయడం జరిగిందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇలా పని చేసిందా అని వారు ప్రశ్నించారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ఇక ప్రజల సమస్యలే ఉండబోవని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దోలా, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు, శేష రమేష్ అంకాల్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, గిరిరాజు, సుబ్బయ్య దస్తగిరి, వీరయ్యమూర్తి నరసింహస్వామి చైర్మన్ సుబ్బరాయుడు వైసిపి నాయకులు చాంద్ బాషా రెహమాన్, లూకా ప్రసాద్, గుర్రప్ప, దస్తగిరి రంగయ్య, పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి..

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** తమకు వారసత్వం ద్వారా సంక్రమించిన భూమిన కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, తమ భూమి ఆక్రమణకు గురికాకుండా అధికారులు తమకు న్యాయం చేయాలంటూ దొరపల్లి గ్రామానికి చెందిన కున్నూరు మహేంద్ర విజ్ఞప్తి చేశారు. బుధవారం దొరపల్లె గ్రామంలో బాధితులు మాట్లాడుతూ తమకు వంశపారపర్యంగా సంక్రమించిన 34 సెంట్ల భూమిలో ఐదు సెంట్ల భూమిని గ్రామానికి కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఈ విషయాన్ని గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. అయితే తిరిగి మరల ఆ వ్యక్తులే తమ ఐదు సెంట్ల భూమిలో నిర్మాణాలు చేప ట్టేందుకు ఇసుక, ఇటుకలు తదితర సామాగ్రిని స్థలం వద్దకు తరలించారని తెలిపారు. ఇరువురి దగ్గర ఉన్న ఉన్న రికార్డులను పరిశీలించి అధికారులే తగిన న్యాయం చేయాలని బాధితులు కోరారు.



మాట్లాడుతున్న బాధితులు

## టిడిపి కండువాలు కప్పుకున్న 50 కుటుంబాలు



ధర్మారం సుబ్బారెడ్డి సమక్షంలో టిడిపిలో చేసిన హుస్సేనాపురం గ్రామ నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండల పరిధిలోని హుస్సేనాపురం గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి సమక్షంలో గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాను కప్పుకున్నారు. బుధవారం బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యటించిన సమయంలో గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టిడిపిలో చేరడం ఎంతో సంతోషకరమైన విషయమని ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో, ఇటు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. వైకాపా పాలనలో ప్రజలు విసిగిచెందారని, అవినీతి, అక్రమాలతో రాష్ట్రం అభివృద్ధి చెందిందే తప్పా, ప్రజల సమస్యలను ఏకరుపెట్టిన ఘనత కూడా వైకాపాకే దక్కుతుందన్నారు. వేల సంఖ్యలో యువతీయువకులు ఉన్నత చదువులు చదివి, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగలుగా మిగిలిపోతున్నారన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేని ధౌర్భాగ్య స్థితిలో సిఎం జగన్ ఉన్నారని, ప్రజల నెత్తిన అధిక ధరలతో భారం మోపుతూ,ప్రజలుకష్టాలు పడుతుంటే వాటిని పరిష్కరించకుండా తన స్వలాభం చూసుకుంటున్నారే తప్పా ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన చేయలేకపోవడం సిగ్గుచేటన్నారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకొని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిద్దామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**టిడిపిలో చేరిన వారిలో :** బి.శ్రీనివాసరెడ్డి, ఎన్.తిమ్మారెడ్డి, ఈ.గంగాధర్‌రెడ్డి, బి.లోకేశ్వర్‌రెడ్డి, ఎన్.తిమ్మారెడ్డి, బి.చెన్నారెడ్డి, బి.విష్ణువర్ధన్‌రెడ్డి, బి.పాలక్షిరెడ్డి, బి.సురేంద్రనాథ్‌రెడ్డి, పి.నాగేశ్వరరావు, బి.నారాయణరెడ్డి,బి.రాఘవరెడ్డి,ఎన్.సంజీవరెడ్డి,ఎం.ఆంజనేయులు, ఎన్.నవీన్‌రెడ్డి, వడ్డె ఈశ్వరయ్య, డి.ఇమాములు, ఎం.నాగేంద్ర, వీరారెడ్డి, మంచాల లక్ష్మన్న(రంగాపురం), ఆకుల నాగేశ్వరరావు, ఒడిగించుల మల్లికార్జున, గుండాల శాంతరాజు తదితరులు టిడిపిలో చేరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆర్ఈ.రాఘవేంద్ర, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మురళీకృష్ణగౌడ్, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, మెట్టుపల్లె సుదర్శన్, న్యాయవాది అరుణ్, వెంగళాంపల్లె రాము, జనసేన నాయకులు జగదీష్, హుస్సేనాపురం గ్రామ టిడిపి నాయకులు కె.జానార్ధన్, ఐడి లక్ష్మన్న, ప్రహ్లాద, శ్రీనివాసులు, వల్లె శ్రీనివాసులు, కుమార్, హరికృష్ణ, ఏ.ఆంజనేయులు, కాశీనాథ్, రాంమోహన్, రమేష్ పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం - మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమని ఆలూరు టీడీపీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్ర మం నగరూరు, బిణిగేరిగ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజలకు వచ్చే సంక్షేమ పథకాల గురించి ఇంటింటికెళ్ళి వివరించారు. వైసీపీ హయాంలో ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదన్నారు. వైసీపీని సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని, 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పరామరెడ్డి, సొసైటీ మాజీడైరెక్టర్ కృష్ణ యాదవ్, శేషాద్రి నాయుడు, ముత్యాలరెడ్డి, ఎంపిటీసీలు నరసప్ప, రహీంతుల్లా, గోవిందు, నారాయణ, చంద్రశేఖర్ చౌదరి, గోపాల్, శేషిరెడ్డి, సతీష్ కుమార్, రాఘవేంద్ర, సిద్దు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల అవకతవకలపై కలెక్టర్‌కు టీడీపీ నాయకుల ఫిర్యాదు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** అధికార వైకాపాకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని, ఓటర్ల జాబితాలో చోటు చేసుకన్న అవకతవలకను సరిదిద్ది తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీటీనాయుడు, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిలు టీజీభరత్, కేఈ శ్యామ్‌బాబు, ఆకెపోగు ప్రకకార్, బీవీ.జయనాగేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌లు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జి.సృజనకు పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు.ఎల్లప్ప, సత్రం రామక్రిష్ణుడు, జేమ్స్, ఎల్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:**

కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యాగంటిపల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి అన్నారు. బుధవారంనాడు వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలోఓ భాగంగా యాగంటిపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని శాఖల మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ సేవా కార్యక్రమాలను అందివ్వడం జరుగుతుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె వైకాపా నాయకులు బండి బ్రహ్మానంద రెడ్డి, అగ్రికల్చర్ ఎ.ఈ.వో ఓబులేసు, పశువైద్యులు డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రాచీ, జాఫర్ హుసేన్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు వివరించేందుకే పల్లెకు పోదాం కార్యక్రమం



**పాములపాడు, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు వివరించేందుకే పల్లెకు పోదాం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని నందికొట్కూరు శాసనసభ్యులు ఆర్థర్ అన్నారు బుధవారం మా నమ్మకం నువ్వే జగనన్న పల్లెకు పోదాం కార్యక్రమం మండలంలోని వేంపెంట గ్రామ సచివాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేఆర్థర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, నవరత్నాల పథకాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని అలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ మన రాష్ట్రానికి కావాలని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గోపికృష్ణ అధ్యక్షత నిర్వహించగా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ, ఈఓఆర్డి శ్రీనివాసులు నాయుడు, డిప్యూటీ ఎమ్మార్వో పటాన్ బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, గంటా రమేష్ , ముడియాల రమణారెడ్డి, భీమశంకర్, ఎంపీటీసీ బషీర్, చెలిమిళ్ళ సర్పంచ్ కోట్ల చంద్ర రెడ్డి, రుద్రవరం సర్పంచ్ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు



షూరిటి బాండ్లను అందజేస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలనకు విసిగి పోయిన రాష్ట్ర ప్రజలు టిడిపి పాలన కోసం ఎదురుచూస్తున్నారని టిడిపి నాయకులు టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,సల్లా ధనుంజయుడులు తెలిపారు.చాగలమర్రి పట్టణంలోని శివాలయం వీధిలో బుధవారం బాబుషూరిటీ భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరిగి బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోహన్ క్రిష్ణ, ఫకృద్దీన్, అబ్దుల్లా, నరేంద్ర, చంద్రబాబు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే పేదల జీవితాలకు భరోసా

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే పేదల జీవితాలకు భరోసా లభిస్తుందని టీడీపీ నాయకులు బొబ్బల మద్దిలేటి రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం కొండా పేటలోని 105వ బూతులో బుధవారం బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజలకు టీడీపీ పథకాలపై అవగాహన కల్పించారు. 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి బనగానపల్లె ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతోపాటు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందాం



కరపత్రాల ద్వారా పథకాలను మహిళలకు వివరిస్తున్న విజయ్‌భట్

**డోన్, మేజర్‌న్యూస్ః** నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలుద్దామని నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌భట్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాతపేట నందు బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ప్రజలకు, మహిళలకు టిడిపి అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు.

## ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్‌ను వినియోగించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, ప్లాస్టిక్ వాడాకాన్ని ప్రతి ఒక్కరు నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లిటిల్ ఫ్లవర్ ఎడ్యుకేషనల్ సొసైటి అధ్యక్షులు జిహెచ్ కలిముల్లా, విద్యాకమిటి వైస్ ప్రెసిడెంట్ వాహిద్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లైఫ్ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలిముల్లా, వాహిద్‌లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణం ఎంతో దెబ్బతింటుందని, ప్లాస్టిక్ వాడాకాన్ని నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ వాడాకాన్ని తగ్గించి వాటికి బదులుగా పేపర్‌తో తయారు చేసిన వాటిని వాడాలన్నారు. క్యారీ బ్యాగులు, ప్యాకి ంగ్ చేసేందుకు వాడే వాటిని పేపర్‌తోతయారుచేసిన వాటిని వాడాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతాయో, పర్యావరణం ఎలా దెబ్బతింటుందో విద్యార్థినీలు ఇంట్లో తల్లిదండ్రులతో పాటు చుట్టుపక్కల ఇరుగు పొరుగువారికి అవగాహన కల్పించి ప్లాస్టిక్ నిషేదానికి తమవంతుగా కృషి చేయాలన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రోత్సహక బహుమతులను సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత జగనన్నదే- యుగంధర్ రెడ్డి

**- పేద ప్రజల సంక్షేమమే జగన్ ధ్యేయం**

**- వైసీపి మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి**



సంక్షేమ బోర్డును వివరిస్తున్న వైసీపి నాయకులు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైయస్‌జగనన్న పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయని మిడ్తూరు మండల జడ్‌పిటిసి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామంలో నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అభివృద్ధి గురించి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందుకు జగన్‌ను సీఎం చేయాలని ఇంటింటికి వివరిస్తూ వైసీపీలో జోష్ నింపారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి అన్నారు. అనంతరం సహకార సొసైటీ చైర్మన్ నాగతులసి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డికి మరోసారి చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు జగనన్నకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. అనంతరం శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి చేసిన అభివృద్ధిని జిల్లాలో ఎక్కడా లేని విధంగా నందికొట్కూరు తాలూకాను అభివృద్ధి చేశారని జగనన్న ఇచ్చిన హామీలను వంద శాతం పూర్తిచేశారని నాగతులసి రెడ్డి అన్నారు.అందుకే మరోసారి జగనన్నను సీఎంగా చేసి రుణం తీర్చుకుందామని వైసీపీ కార్యకర్తలను, ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీయన్‌ఎస్ రెడ్డి, ఎంపీపి మల్లు వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపి నబీ రసూల్, తిమ్మాపురం సర్పంచ్‌లు నాగస్వామి రెడ్డి, ఫణిభూషణ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామ కృష్ణా రెడ్డి, జేఏసీ కన్వీనర్ రవి, చంద్రమౌళి, మహేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, తదితర వైసీపీ కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో వి.తిమ్మాపురం గ్రామం

**- గ్రామంలో తాగునీటి కటకట - కాలిపోయిన విద్యుత్ మోటారు**

**- రోడ్లపైనే మురికినీరు -పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి, సర్పంచు**

**- మురికినీటిలో నడిచేదెలా - అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించండి**

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామం సమస్యలకు నిలయంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తాగునీటి కోసం వేసిన బోరు విద్యుత్ మోటారు చెడిపోవడం వలన గత మూడు రోజుల నుంచి నీటి సరఫరా బంద్ కావడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని గ్రామస్తులు వాపోయారు. సూగూరు ఎస్‌ఎస్ ట్యాంకు నుండి వచ్చే నీరు నిలిచిపోవడం వలన తాగునీటి కొరత ఏర్పడిందని పొలం వద్ద ఉండే బోరు వద్ద వెళ్ళి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అధికారులకు, సర్పంచులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. విద్యుత్ మోటారుకు మరరమ్మత్తులు నిర్వహించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, సూగూరు ఎస్‌ఎస్ ట్యాంకు నుంచి వచ్చే నీటిని కూడ గ్రామానికి సరఫరా చేయాలని వారు సంబంధిత అధికారులను కోరారు. అలాగే గ్రామంలోని మురికి కాల్వల్లో చెత్త చెదారం నిండిపోయి మురికినీరు సిమెంట్ రోడ్డుపై రావడంతో పాదచారులు, పాఠశాలకు వెళ్లే చిన్నారులు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందన్నారు. ఈ మురికినీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాలకు గురవుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు తమను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని గతంలో హామీలు ఇచ్చారని, ప్రస్తుతం సమస్యలను గాలికొదిలేశారన్నారు. ఉన్నతాధికారులు సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు. ఈ విషయంపై ఎంపిడిఓ మణిమంజిరి దృష్టికి తీసుకెళ్లగా, సమస్యను పరిష్కరిస్తామన్నారు.



రోడ్లపైనే మురికినీరు

---

## క్రీడల ద్వారా క్రీడాకారులు
# మన కీర్తిని ప్రపంచానికి చాటాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** క్రీడల ద్వారా క్రీడాకారులు మనకీర్తిని ప్రపంచానికిచాటాలని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగం డ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు రాష్ట్ర స్థాయి 70వ సీనియర్ మహిళా కబడ్డీ పోటీలను రాత్రి 7.45 ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి జ్యోతి ని వెలిగించి పోటీను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని గోనెగండ్లలోని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడల ద్వార పలు ప్రాంతాల సంస్కృతులు ఇతర ప్రాంతాలకు పరిచయం అవుతాయని ఆయన అన్నారు. క్రీడలతో క్రీడాకారులకు దేహదారుఢ్యం,మానసిక ఉల్లాసం పెరుగుతాయన్నారు. క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించి వారికి ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ పోటీలను స్వర్గీయ మేకల పెద్ద రంగస్వామి స్మారకార్థం నిర్వహిస్తున్నారని ఈ పోటీలకు రాష్ట్రంలో లోని 13 జిల్లాల నుంచి 180 మంది క్రీడాకారులు హజరయ్యారని అలాగే 50 మంది నిర్వాహకులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారని ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 10 పంజాబ్ లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొం టారని తెలిపారు. కావున క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయి కి ఎంపిక కావాలని ఆయన కోరారు. అక్కడ ఆంధ్రప్రదేశ్ ప్రతిభను దేశానికి చాటాలని క్రీడాకారును కోరారు. క్రీడాకారులకు ఉచిత భోజనం, బస ఏర్పాటు చేసినట్లు పోటీలు పగలు అలాగే రాత్రి ఫ్లడ్ లైట్స్ వెలుగులో జరుగుతాయన్నారు. ఈ పోటీలు కర్నూలు జిల్లా కబడ్డీ అసోషియేషన్,ఆంధ్రకబడ్డి అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, కబడ్డీ పోటీల నిర్వాహకులు కుబేర నాయుడు, జాకీర్ హుస్సేన్, ఎంపీపీ నసరుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యులు బందే నవాజ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రామన్, దేవేంద్ర, ఇస్మాయిల్ సీనియర్ కబడి క్రీడాకారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

సూర్య



### సచివాలయ వ్యవస్థతో ..

# గాంధీ కలల స్వరాజ్యం

★ సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

★ నమ్మకద్రోహుల మాటలు నమ్మకండి

★ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నారేళ్లు గాంధి కలలు కన్న స్వారాజ్యం తీసుకొచ్చి పల్లె ప్రగతిలో బాగంగా సచివాలయ వ్యవస్థను తీసుకోచ్చారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి పేర్కోన్నారు. బుదవారం నందవరం మండలం నాగలదిన్నె గ్రామంలో సచివాలయం-1 నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దశరథరామయ్య అద్యక్షతన జరిగిన సభనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అధికాకరంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఘణత జగనన్నదే అన్నారు. విద్య, వైద్య వ్యవస్థలు సంపూర్ణ మార్పును అందుకున్నాయన్నారు. అమ్మ ఒడి, పీజ్‌రియంబర్స్‌మెట్‌తో పేదల విద్యకు ఎంతో సహకారం అందించారని ముఖ్యమంత్రి నమ్మకాన్ని వమ్ముచెయ్యకుండా ప్రతిఒక్కర్గూ తమ పిల్లలను ఉన్నత విద్యను అందిస్తే అదే వారికి మీరు ఇచ్చె ఆస్తులన్నారు. వైద్యం అందించి గ్రామస్థాయి వరకు పేదల వైద్యం కోసం విలేజ్ క్లీనిక్ లతో పాటు జగనన్న



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపిన ఏకైక ముఖ్యమంతి జగనన్ననే అన్నారు. ఎమ్మిగనూరు ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకాలు, తుగంభద్ర దిగువకాలువ, జిఆర్‌పి, ఆర్‌డిఎస్, పులికనుమ లాంటి ప్రాజెక్టులు తీసుకురావడంతోనే పచ్చని పొలాలు తుంగభద్ర తీరంలో దర్శన ం ఇస్తున్నాయి అన్నారు. నాగులదిన్నె వంతెన పూర్తి చేయిన ఘనత కూడా మన ముఖ్యమంత్రికే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎర్రకోట

దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వినర్ శివారెడ్డిగౌడు, బిసి సెల్ ఎమ్మిగనూరు నాయకులు విరుపాక్షిరెడ్డి, పిఆర్‌డిఇ చంద్రశేఖర్, ఎఇ జయన్న, ఈఓఆర్‌డి ఈశ్వరయ్య, కార్యదర్శి రామారావు, సర్పంచ్ లక్ష్మి, ఎంపిటిసిలు అతవుల్లా, యల్లమ్మ, వైకాపా నాయకులు శరత్, లింగమూర్తి, షేకహమ్మద్, రమేష్, బుగడి ఈరన్న, తిమ్మప్ప, బొంబాయిరాజు, రంగారెడ్డి, బోయ క్యాతం పెల్లల రాముడు, సచివాలయ సిబ్బంది, వాలెంటీయర్లు, బుక్‌కీపర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్‌పై అవగాహన కార్యక్రమం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని న్యాయ సేవా సదన్‌లో బుధవారం ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్‌అదాలత్‌పై అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్.వెంకటనాగశ్రీనివాసరావు, శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షుడు ఎం.వెంకటహరినాథ్ అవగాహన కల్పించారు. రవాణా సేవలు, మున్సిపాలిటి, ప్రజా రోగ్యం, బీమాసౌకర్యం, బ్యాకింగ్, విద్య, విద్యాసంస్థలు తదితర సేవలపై అవగాహన కల్పించారు. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తారన్నారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు.

## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

### - ఎలక్షన్ డిప్యూటి కలెక్టర్ వెంకట శివ



ర్యాలీలో పాల్గొన్న ఎలక్షన్ డిప్యూటి కలెక్టర్, అధికారులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలు ఖచ్చితంగా బడిలో ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ డిప్యూటి కలెక్టర్ వెంకట శివ తెలిపారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో విద్యార్థులతో కలిసి బడి ఈడు పిల్లలపై అవగాహన కొరకు ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాల్య దశలోనే విద్యార్థులు విద్యాభ్యాసం సక్రమంగా జరగాలన్నా, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలన్నా ప్రతి పిల్లవాడిని బడికి పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నాడు-నేడు పనుల క్రింద పాఠశాలల అభివృద్ధి చేపట్టిందని ప్రతి పిల్లవాడి ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి హరిత, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, ఏఎస్ఓ అరుణాదేవి, ఎంఈఓలు యశోద, మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ చిత్రాన్ని వెంటనే పునర్నిర్మించాలి

**నంద్యాలనూనెపల్లె, మేజర్‌న్యూస్ :** కర్నూలు రైల్వేస్టేష్‌లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కొందరు ఆకతాయిలు భిన్నం చేశారని వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర నాయకుడు సయ్యద్ ముక్తార్‌బాషా అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న రైల్వేశాఖలో ఇలా జరిగిన సంఘటనపై లోతైన విచారణ చేసి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే అధికారులు స్పందించి ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రాన్ని తిరిగి పునర్మించాలని కోరారు.

## ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

**కౌతాళం, మేజర్‌న్యూస్:** కౌతాళంలో ఎంపీ నిధుల ద్వారా డ్రెయినేజీ కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి, సర్పంచ్ పాల్‌దినకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో చేపడుతున్న డ్రెయినేజీ కాలువలను, సీసీ రోడ్ల నిర్మాణ పను లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎంపీ డా.సంజీవ్‌కుమార్, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలను ఏర్పాటు చేస్తుండడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, చౌదరిబసవ, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, చైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు ఉమాపతి, ఎంపీటీసీ రాజ్‌అహ్మద్, సమ్మద్‌బాషా, వార్డు మెంబర్ రామకృష్ణ, యాలీఖాసీం, వడ్డే హుసేని తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ కాలువ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

## మండలంలో పెద్ద గౌరమ్మ పండుగ సందడి

### ★ గౌరి నోములతో మహిళల పూజలు

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని నిర్వహించే పెద్ద గౌరమ్మ పండుగ మండలంలోని కన్నల పండువగా జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలకు సంబంధించిన పండుగ కావడంతో గ్రామీణా ప్రాంతాల్లో ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. పౌర్ణమి రోజున గౌరమ్మ ప్రతిమను ప్రతిష్టాపించి భక్త మహిళలు గౌరి నోములతో పూజాలు చేస్తారు. తీపి పదర్థాలను చేసి గౌరమ్మకు నైవేధ్యం సమర్పిస్తారు. సాయంత్రం దేవాలయాల్లో గౌరమ్మకు హారతిని పట్టి టపాసులు కాల్చుతారు. మండలంలో గురవారం పెద్ద గౌరమ్మ పండుగను జరుపుకుంటున్న సందర్భంగా హొళగుందలో గ్రామీణా ప్రాంతాలకు చెందిన ప్రజలు కిరాణి దుకాణాల్లో సరకులు కొనగోలు చెయడం, బస్టాండ్‌లో చెక్కర హారతి, టపాసులు, పూలను కొనగోలు చేశారు. దింతో బస్టాండ్‌లో పండుగ సందడి వాతవరణం నెలకొంది.



చెక్కర హారతిని కొనుగోలు చేస్తున్న దృశ్యం

## మున్సిపల్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి



చైర్మన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిఐటియు నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** విధులు నిర్వహిస్తూ, మున్సిపాలిటీ నందు పనిచేస్తూ మృతి చెందిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ 60 సంవత్సరాలు వయస్సు నిండి ఆప్కాస్‌లో ఉండి రిటైర్మెంట్ అయిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వికెఆర్ కాంట్రాక్ట్ ఏజెన్సీ నుంచి కార్మికులకు రావాల్సిన ప్రోవిడెంట్ ఫండ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, 2003 ఫిబ్రవరి నెల పారిశుద్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న హెల్త్ అలవెన్స్ చెల్లించాలని కోరారు. అందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ సిఐటియు నాయకులతో మాట్లాడుతూ ప్రతి సమస్యను క్షుణ్ణంగా చర్చించి, పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామిచ్చారు.

## సంక్షేమ ప్రదాతకు అండగా నిలుద్దాం

### మండల వైకాపా కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ ప్రధాత వైయస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుద్దామని మండల వైకాపా కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేరేడచెర్ల గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, లబ్దిని ఒక్కొక్క కుటుంబం ఎంత లబ్దిచేకూరిందో కరపత్రాల ద్వారా ప్రజలకు అందించి, వివరించారు. అదేవిధంగా డోన్ నియోజకవర్గంలో నేడు పట్టణాలతో పాటు గ్రామాలు సైతం అభివృద్ధి చెందాయంటే ఒక్క మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. నేడు ఎన్నో గ్రామాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయన్నారు. కావున రాబోయే ఎన్నికలలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని డోన్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి సిద్దంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచెర్ల గ్రామ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అనీల్, ఉప సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి, కొమ్మెమర్రి సర్పంచ్ దస్తగీరమ్మ, వైకాపా నాయకులు పి.వెంకటేశ్వర్లు, పి.వెంకటరెడ్డి, మద్దుబాయ్, ప్రముఖ న్యాయవాది ఎం.నాగభూషణంరెడ్డి, భూలక్ష్మి, గ్రామ ప్రజలు వాలంటీర్లు, గృహసారధులు, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న మండల వైకాపా నేతలు

# ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు

## – ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి వారు ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికి సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేశారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని వాటిని పరిష్కరించి డ్రైనేజీ సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి గ్రామ ప్రజలు తీసుకుని వచ్చారు. అందుకు స్పందిస్తూ వీలైనంత త్వరగా వీటిని పరిష్కరించే దిశగా చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, మండల అధ్యక్షులు



సంక్షేమపథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

చెన్నారెడ్డి, సచివాలయాల జేఏసీ కన్వీనర్‌లోటరీ బాషా, మండల అధికారి శివప్రసాదరెడ్డి, ఎంపీడీఓ శివనాగప్రసాద్, ఎస్ఐ రాజారెడ్డి, వ్యవసాయ అధికారి సుధాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రంగస్వామి, హౌసింగ్ ఎఇ రామయ్య, పంచాయతీ రాజ్ ఎఇ సుబ్బారెడ్డి, సర్పంచ్ శకుంతలమ్మ, ఎంపీటీసీ సరోజమ్మ, వైసీపీ నాయకులు యల్ల శేఖర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామిరెడ్డి, మోహన్‌రెడ్డి, సుబ్బరాయుడు, మాదన్న, నాగరాజు, రామకృష్ణుడు, రవిరెడ్డి, శివారెడ్డి, రాధాకృష్ణ, పంచాయతీ సెక్రటరీ ఇన్‌చార్జి వీఆర్వో బాల మద్దిలేటిలు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## – వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్.జగన్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని 19వవార్డులో జగనన్న ఏపీ ఎందుకు కావాలని అనే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లం మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల ద్వారా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మంత్రిగా చూడబోతున్నామన్నారు. బీసీ వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయలేని పనులను సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో జరిగాయన్నారు. డిసెంబర్ 23వతేదీన పాణ్యం నియోజకవర్గంలో సామాజిక న్యాయం బస్సు యాత్ర ప్రారంభవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి గోవర్ధన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వీరశంకర్‌రెడ్డి, బీసీ నాయకులు శివరామస్వామి, లక్ష్మిపతి, వెంకటరమణ, మేరమ్మ, అయ్యస్వామి, కల్లూరు అర్బన్ సోషల్ మీడియా కో–కన్వీనర్ సంతోష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఉచితంగా భవానీ దీక్ష దుస్తులు పంపిణీ



భవాని దీక్షాపరులకు దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం వచ్చిందంటే దీక్షల్లో భక్తులు తమకు ఇష్టమైన దేవతలకు ఇష్టమైన దీక్ష దుస్తులు ధరించి మండల, అర్ధమండల దీక్షల్లో ఉంటూ తమ మొక్కులు తీర్చుకుంటుంటారు. అయితే పేదవారు పూటగడవమే కష్టంగా ఉన్న వారు తమ ఆరాధ్య దైవాన్ని కొలువాలంటే అనేక ఇబ్బందులు పడా ల్సిందే. అలాంటి వారికి తానున్నాంటూ చింతలపల్లె వాసు పేదవారికి చేదోడువాదోడుగా ఉంటూ దాతల చేత భవానీ, శివమాల దుస్తులను సహాయం చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడుతూ పేదవారికి కూడా మాల ధరించవచ్చనే ధైర్యాన్ని అందిస్తున్నారు. కార్తీక మాసం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు భవానీ, శివమాల ధరించే వారికి దాతల సహకారంతో దుస్తులను పంపిణీ చేయిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం అరుంధతినగర్‌కు చెందిన వెంకటేశ్, సురేష్, గిరి, శివలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల అధ్యక్షులు దండెదస్తగిరి, ప్రధాన కార్యదర్శి ప్రసాదరెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, మామిడి మధుసూధన్, లక్ష్మీనారాయణలు భవానీ దుస్తులు పంపిణీ చేశారు.

### బేతంచర్ల మండలంలో

# ఉపాధి పని అదనంగా 50 రోజులు : ఎంపిడిఓ



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం బేతంచెర్ల మండలంను కరువు మండలంగా గుర్తించడంతో ఉపాధి కూలీలకు అదనంగా 50 రోజులు పని దినాలు కల్పిస్తున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ దస్తగిరి బాబు అన్నారు. బుధవారం ఎంపీడీవో ఆఫీస్ నందు ఇన్చార్జ్ ఎంపీడీవో దస్తగిరి బాబు,ఏపీఓ శేషన్న అద్వర్యంలో ఉపాధి సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్ లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు మండలంగా గుర్తించినందుకు అదనంగా 50 రోజులు ఉపాధి కూలీలకు పని కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా కమిషనర్ వారి ఆదేశాల మేరకు పనుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా 2024 –25 సంవత్సరానికి మండలం నందు 1000 ఫారం పాండ్లు,ఐదు అమృత సరోవరు కుంటలు ,100 మినీ అమృత్ సరోవర్ కుంటలు ,300 ఎకరాలు పండ్ల తోటల పెంపకం.. మొదలగురకాల పనులు గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సి సుబ్బా నాయక్ , టెక్నికల్ అసిస్టెంట్లు శంకర్ నాయక్ శీను మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో బొజ్జమ్మ..

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన దిడ్డికాటి మాధవ స్వామి కుమార్తె పెళ్లి వేడుకలు ఆస్పరి మండలం కారుమంచి గ్రామంలో వరుడు నివాసంలో ఘనంగా జరిగాయి. పెళ్లి వేడుకలుకు జిల్లా వైసిపి మహిళా సంఘం అద్యక్షురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ,మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడు సుఖ సంతొషాలతో జీవిస్తున్నారని వైఎస్సార్ పెళ్లి కానుక అందించి పేద మహిళలను ఆదుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



వధూవరులతో మాట్లాడుతున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచు

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్:** మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రాలయం సర్పంచు నెల్లిబండ్ల భీమయ్య పేర్కొన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన కంసాలి పరమేశ్వర్ అనారోగ్యంతో బాధ పడుతూ, బుధవారం మృతి చెందాడు. మృతుడికి వైఎస్సార్ పథకం నమోదు కావడంతో మృతుడి కుటుంబానికి భీమా పథకం కింద రూ.లక్ష మంజూరు అయ్యాయని, తక్షణ సహాయం కింద రూ.10వేల నగదును ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచు వెల్ఫేర్ అధికారిణి అనీత చేతులమీదుగా నగదును అందజేశారు. మిగతా నగదును నామిని ఎల్లప్ప ఖాతాలో జమ చేస్తామన్నారు. ఇందులో వాలంటీర్ నరసింహా ఉన్నారు.

### మహిళా సిబ్బంది, విద్యార్థులను

# రక్షించండి: ఐద్వా డిమాండ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని నారాయణ కళాశాలలో మహిళల పట్ల జరుగుతున్న అరాచక, అమానవీయ సంఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయని, కళాశాల సీఈవో లింగేశ్వరరెడ్డి నుంచి మహిళా సిబ్బంది, విద్యార్థినిలను కాపాడాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, అలివేలు కోరారు. ఈ మేరకు బుధవారం పోలీసులను కలిసి వినతిపత్రం అందజేశారు. కళాశాల సీఈవో లింగేశ్వరరెడ్డి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఆయన బూతు వీడియోలు ఆయన ప్రవర్తనను తెలియజేస్తున్నాయన్నారు. లింగేశ్వరరెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజా తంత్రం మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



పోలీసులతో మాట్లాడుతున్న దృశ్యం

# నది జలాలు ఎండగడితే భవిష్యత్తు తరాలకు ప్రశ్నార్ధకం

## సైకో పాలనలో గోసపడుతున్న అన్నదాత : టిడిపి

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** నది జలాలు ఎండగడితే భవిష్యత్ తరాలు, ప్రశ్నార్ధకరంగా ఉంటుందని, సైకో పాలనలో అన్నదాతలు అల్లాడుతున్నారని టిడిపి యువ నాయకులు మన్నే గౌతమ్ రెడ్డి అన్నారు. బుధవారం బేతంచర్ల నగర పంచాయతీ శ్రీనగర్ కాలనీ బూతు నెంబర్ 262 నందు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన బాబు షఉరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి యువ నాయకులు మన్నె గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి జగన్ మాది రైతు ప్రభుత్వం అని రైతులపై కపట ప్రేమ చూపిస్తూ రైతులను నిలువు దోపిడీ చేశారని వాపోయారు .సర్కార్ నిర్లక్ష్యంతో సాగునీరు త్రాగు నీరు సముద్రం పాలు చేయడం జగన్ అవివేకానికి నిదర్శనం ప్రాజెక్టులన్ని విధ్వంసం చేస్తూ రైతుల పాలిట శాపంగా మారిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారుదేశ చరిత్రలోనే నదులను అనుసంధానం చేస్తూ కరువు ప్రాంతమైన



రాయలసీమకు నీరు అందించిన ఘనత చంద్రబాబు నాయుడు కు మాత్రమే సాధ్యపడిందని కావున ప్రజలు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాకర్ల తిరుమలేశ్ చౌదరి, ఉన్నం చంద్ర శేఖర్, మాదినేని నారాయణస్వామి, కనపకుంట మధుసూదన్ రెడ్డి, డోన్ నియోజకవర్గం టి డి పి ప్రధాన కార్యదర్శి వినయ్ చౌదరి, వేణు గోపాల్ రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీ కృష్ణ, మురళి, మైసూరా రెడ్డి, ఎస్.వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# దళితునిపై దాడి చేసిన సర్పంచుపై చర్యలు తీసుకోవాలి



సమావేశ ంలో మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** కొళాయి కనెక్షన్ ఇవ్వనని నీ అంతు చూస్తానని, బెదిరించడమేకాకుండా కులవివక్షతో కులం పేరుతో దూషించి దాడి చేసిన సర్పంచుపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తిక్కప్ప, మాజీ కౌన్సిలర్ బాలాజీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే వద్ద, పోలీస్ సమక్షంలో దుర్భాషలాడుతూ, ఏం పీక్కుంటావ్ అంటూ నీకు కొళాయి కనెక్షన్ ఇవ్వనని దళితుడిని సర్పంచు ఇలా వ్యవహరించడం సమాంజసం కాదన్నారు. గ్రామాల్లో నేటికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాలైనా కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతుందని, వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదని వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని మాల లక్ష్మన్నకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి, హుసేని, మాలమహానాడు సీనియర్ నాయకులు బసాపురం ఈరన్న, ఆలూరు నాయకులు ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# చురుగ్గా జగనన్న గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన**



**జూమ్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ జి.సృజన**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** మెగా కంప్లీషన్ డ్రైవ్‌లో చురుగ్గా జగనన్న గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. బుధవారం జూమ్‌కాన్ఫరెన్స్ ద్వారాజగనన్న గృహ నిర్మాణంలో పాల్గొనే అధికారులు మరియు ఏజెన్సీలతో ఆమె జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఇళ్ల విషయంలో ప్రత్యక్షంగాపాల్గొంటున్నారు. వారి ఆదేశాల మేరకు ఇచ్చిన సమయం 60 రోజులు అయినప్పటికీ కేవలం 45 రోజులలో 15,891 గృహాలు పూర్తి చేయాలని,15 రోజులు బఫర్ సమయంగా పెట్టుకోవాలని ఆదేశించినారు.బేస్మెంట్ లెవెల్‌లో 11,938, రూఫ్ లెవెల్ లో 2,383, ఆర్ సి లెవెల్ లో 1,814 ఉన్నాయని వీటిని కచ్చితంగా 45 రోజుల లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అన్ని విధాల సహాయ సహకారాలు అందించుకుంటూ ఇచ్చిన సమయాన్ని అందిపుచ్చుకొని గృహాల నిర్మాణానికి కృషి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ డిఈలు ఎప్పటికప్పుడు క్రింది స్థాయి సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసుకొని కావలసిన మెటీరియల్ సమకూర్చుకునే ఏర్పాట్లు చేసుకోవాలని, గృహ నిర్మాణ బాధ్యత పూర్తిగా డిఈ,అసిస్టెంట్ ఇంజనీర్, మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల పైనే ఉంటుందని, ఎక్కడ ఆలస్యమైనా ఇందులో ఎవర్ని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ సిద్ధలింగ మూర్తి, గనుల శాఖ అధికారి రాజశేఖర్,ఆర్డీఓలు,ఎంపీడీవోలు, డిఇలు, ఏఈలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో అహోబిల నరసింహ దాస కార్యక్రమం

**ఘనంగా సుదర్శన హోమం**





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో బుధవారం అహోబిల నరసింహ దాస కార్యక్రమం వైభవంగా జరిగింది.అహోబిలేశ్వరులు పారువేటకు వెళ్లే ప్రాంతాలలో అహోబిలం నరసింహ దాసకార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం అహోబిలేశ్వరులకు అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ అహోబిల మఠం 46వ పీఠాధిపతి వారి ఆజ్ఞమేరకు,హిందు ధర్మం శ్రీ వైష్ణవ సంప్రదాయ ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఈ శ్రీ అహోబిల నృసింహ దాసకార్యక్రమంలో వేణుగోపాల్ ఆచార్యులు, కలిసి సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన కంకణాలను, హోమం నుండి వెలువడే కాటుకను భక్తులకు అందజేశారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

**– అవుకులో అభివృద్ధి కుంటుపడింది**
**– డీకేటి పట్టాల పేరుతో వైసీపీ నాయకుల దోపిడీ**

**అవుకుమేజర్,న్యూస్‌:** గతంలో అవుకును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా అని ప్రగల్భాలు పలికి ఎటువంటి అభివృద్ధి చేయని అసమర్థ ఎమ్మెల్యే అని బనగానపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారంనాడు అవుకు పట్టణంలో బనగానపల్లె తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజా వేదికపై గ్రామ ప్రజలను ఉద్దేశిస్తూ ఆయన ప్రసంగిస్తూ గత నాలుగున్నరేళ్లుగా అవుకులో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని ఈ అసమర్థ ఎమ్మెల్యే అవుకు ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. ఎస్.ఆర్.బి.సీకి సంబంధించినటువంటి ఇళ్ల పట్టాలు ఎటువంటి అనువైన యోగ్యం కానివి ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే డికేటి పట్టాలు రైతులకు అనువైనవి కానివి, వ్యవసాయానికి పనికి రానివి ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని బీసీ మండిపడ్డారు. అంతేకాకుండా ఎక్కడైనా అనువైనవి డికేటి పట్టాలు ఉంటే వాటిని నిరుపేద రైతులకు ఇవ్వకుండా వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చి నిరుపేద రైతుల పొట్ట కొడుతున్నాడు ఈ అసమర్థ ఎమ్మెల్యే అని విరుచుకుపడ్డారు. ఇంట్లో ఫ్యాన్ వేయాలి అంటేనే భయపడే విధంగా విద్యుత్ బిల్లులు వస్తున్నాయని ఎస్.సి, ఎస్.టిలకు విద్యుత్ 200 యూనిట్స్ దాటితే అధిక బిల్లులతో వేధిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం హయాంలో ఇటువంటివి ఉండేవి కావని అన్నారు. టీడీపీ వచ్చాక అన్ని వర్గాలకు అనుగుణంగా సమన్యాయం చేస్తామని బీసీ తెలిపారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ప్రజా వేదికపై మాట్లాడిన బీసీ జనార్ధన్ రెడ్డి 6 భవిష్యత్తు గ్యారంఈ పథకాల గురించి అవుకు ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా అవుకు పట్టణంలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 315 లక్షలతో అభివృద్ధి చేసినట్టు లెక్కలతో సహా గ్రామ ప్రజలకు వివరించారు. ఇంకా 345 లక్షల రుణమాఫీ చేశామని పేర్కొన్నరు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

# ప్రజలందరి భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి..టి.జి భరత్



**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రజల భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జిభరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్లోని ఆయన కార్యాలయంలో టిడిపి నేత మన్సూర్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో గనిగల్లి ప్రాంతానికి చెందిన ఇమ్రాన్ బృందం యువత, మహిళలు భారీగా టిడిపిలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే కర్నూలు యువతకు మంచి భవిష్యత్తు అందిస్తానని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాలు బాగుపడతాయని చెప్పారు. సైకిల్ గుర్తుకు ఓటేస్తే ఐదేళ్లు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించే అవకాశం ఉంటుందన్నారు. ఇక కర్నూలు ప్రజలు మంచి చేసే నాయకుడు ఎవరో వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. మంచి భవిష్యత్తు కోసం తనని గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మెహబూబ్, రఫిక్, హమీద్, యాఫజ్, జిషాన్, సోను, తదితరులు ఉన్నారు.

# రెచ్చిపోయిన చైన్ స్నాచర్

**మహిళా మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు అపహరణ**

**కర్నూల్ క్రైమ్, మేజర్ న్యూస్ :** తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని భూపాల్ నగర్‌లో మంగళవారం తెల్లవారుజామున ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాల గొలుసును చైన్‌స్నాచర్ అపహరించారు.విషయాన్ని గమనించిన మహిళా అడ్డుకున్న ఫలితం లేకపోయింది. పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం తెల్లవారుజామున భూపాల్ నగర్ లో నివాసం ఉంటున్న మాధవి అనే మహిళ ఇంటి ముందు ముగ్గు వేసి ఇంట్లోకి వెళ్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి స్కూటీ వాహనంపై వచ్చి అడ్రస్ అడుగుతున్నట్లుగా యాక్షన్ చేసి మాధవి మెడలో ఉన్న చైను లాక్కెళ్తుండగా మహిళా తీవ్రంగా పోరాడింది. దాంతో చైన్ స్నాచ ర్ రెచ్చిపోయి ఆమెను కొట్టి కింద పడేసి మెడలో ఉన్న చైన్ ని లాక్కెళ్లాడు. చైన్స్ స్నాచర్ పూర్తి సఫారీ డ్రెస్ వేసుకొని కళ్ళు మాత్రమే కనపడే విధంగా వచ్చాడని ఎందుకు వచ్చాడో తెలియక మాట్లాడుతుండగా ఈ సంఘటన జరిగిందని మహిళా తెలిపింది. అనంతరం గౌడ్‌తో కలిసి తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన తాలూకా పోలీసులు దొంగను పట్టుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది.

# టీడీపీ గెలిస్తేనే కర్నూలు అభివృద్ధి- టీజీ భరత్

**– తాను గెలిచిన వెంటనే కర్నూలుకు పరిశ్రమలు తెస్తా..**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే కర్నూలు అభివృద్ధి చెందుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి టీజీ భరత అన్నారు. కర్నూలు నగరంలోని 50వవార్డు కొత్తపేటలో టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన నగరమా మేలుకో కార్యక్రమంలో టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకొని బాబూ ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలు అందించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను వివరించారు. అనంత రం టీజీ భరత్ మాట్లాడుతూ ఏ వీధికి వెళ్లినా ప్రజల తాగునీటి సమస్యతోపాటు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, వేలాడుతున్న తీగలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు చెబుతున్నారన్నారు. అర్ధరాత్రి సమయంలో కొళాయిలకు నీళ్లు వదిలి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యే చేయాలని ప్రజలను కోరుతున్నారన్నారు. తాను గెలిచి టీడీపీ అధికారంలోకి వస్తే కర్నూలును అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానన్నారు.వార్డు ఇన్‌చార్జి మణి, బూత్ ఇన్ చార్జిల దశరథ్, రంగారెడ్డి, చెన్నప్ప, ఉదయ్, గౌతమి, శిరీష, భరత్, కర్ణ, వెంకటేశ్వరరావు, రిజ్వానా, సానియా, టీడీపీ నేతలు పోతురాజు రవి, మన్సూర్‌అలీఖాన్, మాజీ కార్పొరేటర్లు అబ్బాస్, రామాంజనేయులు, గున్నా మార్క్, తిమ్మోజీ, టీఎన్‌టీయూసీ నాయకులు నరసింహులు, పాల్‌రాజ్ పాల్గొన్నారు.



# ఆగిపోతున్న ఆర్టీసీ బస్సులు

**– ఇబ్బందుల్లో ప్రయాణికులు,విద్యార్థులు**
**– పట్టించుకోని పాలకులు,అధికారులు.. –దుమ్మెత్తి పోస్తున్న ప్రయాణికులు**

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలానికి నడుస్తున్న ఆదోని డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులు చెడిపోయి మార్గ మధ్యలోనే ఆగిపోతున్నయి.దింతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు.హొళగుంద,ధణాపురం వరకు ఆర్‌బి రోడ్డు గుంతలు పడి అధ్వన్నంగా ఉంది.రోడ్డుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు డొక్క బస్సులను నడుపుతుండడంతో ఆ బస్సులు ఏదో కారణంగా తరుచుగా మార్గమధ్యలోచెడిపోయిఆగిపోతున్నాయి.ఆదోని,ముద్దటమాగి బస్సు రెండు రోజులుగా మార్గమధ్యలో ఆగిపోవడంతో ప్రయాణికులు వేరే బస్సు వచ్చేంత వరకు గంటల తరబడిగా రోడ్డుపై పడిగాపులు కాసి వచ్చిన బస్సులో గమ్యస్థానానికి చేరుకుంటున్నారు.ఆదేవిధంగా విద్యార్థి బస్సు కూడా చెడిపోయి ఆగిపోవడం వల్లా విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.రోడ్లు చెండాలంగా ఉన్నాయని ఈ మార్గంలో అత్యవసర సమయంలో దూర ప్రాంతాలకు వెళ్ళాలంటే ఆంతే సంగతి అని ప్రయాణికులు వాపోయారు.ఈ రోడ్లు ఎప్పుడు భాగ పడుతాయో మా మండలానికి కండిషనల్ బస్సులు ఎప్పుడు నడుస్తాయో ఆ దేవుడుకే ఎరుకు అని ప్రయాణికులు వ్యాఖ్యానించారు.ఇంత దారుణమైన దుస్థితి ఎదురైనా అటు పాలకులు,ఇటు సంబంధిత శాఖా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాహనా చోధకులు దుమ్మెత్తి పోస్తున్నారు.రోడ్డు దుస్థితి,బస్సుల పరిస్థితిని చూసి మండలంలో విధులను నిర్వహించడానికి దోని నుండి వచ్చి వెళ్తున్న వివిధ శాఖాల ఆధికారులు జంకుతున్నారు. పోయి..పోయి ఇలాంటి మండలానికి ఎందుకు వచ్చామో అని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రోడ్లు భాగు చేసి మండలానికి కండిషనల్ బస్సులను నడపాలని ప్రయాణికులు,విద్యార్థులు వాహన చోధకులు కోరుతున్నారు.

